# రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## రాజనీతి శాస్త్ర విభాగం

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు ముందుగా కళాశాల ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే ప్రకాష్ బాబు గారు మాట్లాడుతూ 75 వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ భారత రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని పలు రాజ్యాంగ పవిత్రతను కాపాడాలని భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగ ఔనత్యాన్ని అందరికి చాటి చెప్పాలని రాజ్యాంగం ప్రభుత్వం యొక్క విధానం అని రాజ్యాంగంలో ఉన్న చట్టాలన్నీ ప్రభుత్వ విధానంతో నడుచుకోవాలని తెలియజేశారు కళాశాల ప్రిన్సిపాల్ గారైన రామచంద్ర ఆర్కే గారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగ పీఠికను చదివి అందులో ఉన్న ప్రతి అంశాలను అధ్యయనం చేసుకోవాలని భారత రాజ్యాంగ విలువలు కాపాడాలని తెలియజేశారు. తరువాత వీరేంద్రనాథ్ గారు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను గురించి రాజ్యాంగం ఏర్పాటు చేయడంలో రాజ్యాంగ ముసాయిదా కమిటీ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలు గురించి దేశ పౌరులకు అవగాహన కల్పించాలని తెలియజేసినారు సీనియర్ న్యాయవాది అయిన పి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతిపౌరుడు ప్రాథమిక హక్కులను, ఆదేశిక సూత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అంటే శాసన, కార్యనిర్వహక, న్యాయవ్యవస్థలు ముఖ్య పాత్రని పోషిస్తున్నాయని తెలియజేశారు, రాజనీతి శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ పి. బాబ్జి మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా రాజ్యాంగ ముసాయిదాను రూపొందించి 1949 నవంబర్ 26న

ఆమోదించిన రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని. సమన్యాయం సమాన హక్కులు కల్పిస్తూ అందరి వ్యక్తిత్వాలు గౌరవించేలా రాజ్యాంగం రచించారని , జాతీయ ఐక్యతను చాటుకునేలా రాజ్యాంగం రూపుదిద్దుకుందని అన్నారు . రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ సీతామహాలక్ష్మి గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది ప్రతి దేశంలో అత్యున్నతమైన చట్టమని దీనిని విడివిడిగా చదివితే అర్థం కాదని దీని మూలాలను అర్థం చేసుకోవాలని, రాజ్యాంగం ద్వారానే రాజ్యాలు శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు అధికారాలు చెలాయిస్తాయని ప్రజలందరికీ వారి ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ద్వారానే లభిస్తాయి అని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన వక్తృత్వం క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులు అందరికీ బహుమతులు, ప్రసంసాపత్రాలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఫరా ఎస్రున్ , కె.పి.బి.ఎల్.సరోజ, సి.హెచ్. రామారావు, ఎ. రామకృష్ణ , సోషల్ వర్క్ అధ్యాపకులైన రాణి , కుసుమకుమారి, తత్వశాస్త్ర అధ్యాపకులు అయినా సత్యం సూర్యనారాయణ, ఇతర శేఖల అధ్యాపకులు, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



Essay Writing Competition



Quiz Competition





Elocution Competition








Under the Aegis of
NALSA & APSLSA
GOVERNMENT COLLEGE, RAJAHMUNDRY
DST-FIST (2016 - 2021)
RUSA
NCC 18A BN
NCC 3A Girls BN


Under the Aegis of
NALSA & APSLSA
OBSERVATION
GOVERNMENT COLLEGE, RAJAHMUNDRY
DEPARTMENT OF POLITICAL SCIENCE

ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం నవంబరు 27, 2024 7

# రాజ్యాంగంపై పవిత్ర భావనతో ఉండాలి




**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు అన్ని వర్గాలు కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు.**

**దేవీచౌక్:** ప్రతీ ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు అన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం పట్ల పవిత్ర భావంతో ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ రాజ్యాంగ పీఠిక చదివితే అందులోని విలువలు తెలుస్తాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.బాబ్జీ తదితరులు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు.